నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | ఏప్రిల్ 07 , 2024 | www.navatelangana.com

బోధనా సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల యందు డాక్టర్ విభాగంలో బోధన సిబ్బంది కాంట్రాక్ట్ (తాత్కాలికంగా) పద్ధతిపై 31మార్చి 2025 వరకు పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుతున్నట్లు కలెక్టర్ హరిచందన దాసరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ (03), అసోసియేట్ ప్రొఫెసర్ (12), అసిస్టెంట్ ప్రొఫెసర్ (5) సీనియర్ రెసిడెంట్ (04), ట్యూటర్ (15) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 8 ఉదయం 10 గంటల వరకు ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల నల్లగొండ యందు దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. అదే రోజు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఇంటర్ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు nalgonda.telangana.gov.in లేదా www.gmcnalgonda.inను సంప్రదించాలని పేర్కొన్నారు.

జిల్లా కోర్టులో వైద్య శిబిరం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్, చైర్మెన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు, ఈ అథారిటీ కామినేని వైద్యుల సమన్వయంతో జిల్లా కోర్టులో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎం. నాగరాజు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, బి.తిరుపతి, 1వ అడిషనల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, జి. సంపూర్ణ ఆనంద్, జిల్లా 2వ అడిషనల్ సెషన్స్ జడ్జి, డి.దుర్గా ప్రసాద్, ఫ్యామిలీ కోర్ట్ జడ్జి కె.కవిత, డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, కె. విశ్వనాథ్ దిలీప్ రావు, ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు ఎం.ఈ. లూథర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎస్. వెంకట్ రెడ్డి, కార్యదర్శి జి. లింగయ్య పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను గెలిపించాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రస్తుత రాజకీయాల్లో కమ్యూనిస్టులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో నిర్వహించిన ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ. జహంగీర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 30 ఏండ్లుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్రమశిక్షణ కలిగిన, నాయకుడిగా,కార్యకర్తగా పనిచేస్తున్న జహంగీర్‌ను పార్లమెంటుకు పంపించాలని కోరారు. చరిత్రను వక్రీకరించి మతాల పేరు మీద ప్రజల మధ్య ఘర్షణ వాతావరణ సృష్టించే బీజేపీని ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా కోట్లాది రూపాయలు పొందిన బీజేపీ విధానాల్ని ఎక్కడికక్కడ ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు. దేవుడి పేరు మీద రాజకీయాలు చేస్తున్న మోడీ విధానాలు చూసి ప్రజలు అవాక్కవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో గొంతు విప్పే కమ్యూనిస్టు అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ ,పార్టీ సీనియర్ నాయకులు పావనుగుల్ల అచ్చాలు, శీలా రాజయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నరసింహ, కల్లూరి కుమారస్వామి, లడే రాములు, మెట్టు నరసింహ ,గుడిసె లక్ష్మీనారాయణ, మేడి సుగుణమ్మ ,మెట్టు పరమేష్, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, అరూరి శంభయ్య ,కందగట్ల గణేష్, నకిరేకంటి రాములు,డి.లింగస్వామి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ పర్యటనలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఖండించారు. శనివారం పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ మాట్లాడుతున్న భాష రాష్ట్ర ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. గద్దల్లాగా వాలుతామని పేర్కొంటున్న కేసీఆర్ కు గద్దలు, డేగలు, శ్మశానంలోనే వాలుతాయన్న విషయం తెలుసుకుంటే మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని శ్మశానం చేసిన కేసీఆర్ మేడిగడ్డను, కాళేశ్వరం ను తానే స్మశానంతో పోలుస్తున్నాడన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఒక్క ఓటుతో గెలిచిన గెలిచినట్లన్న విషయాన్ని కేసీఆర్ గుర్తించాలన్నారు. కేసీఆర్ మాట్లాడుతున్న భాషను చూస్తుంటే తన మైండ్ ఖరాబై గాయి గాయి అయితుండన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్, విద్యా, వైద్య వ్యవస్థ బీఆర్ఎస్ పాలనలోనే నాశనమయ్యాయన్నారు. బీబిఆర్ఎస్ బీజేపీకి బీ టీం గా పనిచేస్తుందన్నారు. ఇక వెంట పడతామని కేసీఆర్ పేర్కొంటున్నాడని ఆయనేమైనా జంతువా.. వెంటపడటానికి అని ప్రశ్నించారు. సాగర్ ఉప ఎన్నికల సందర్భంగా ముసలమ్మ లిఫ్టును సంవత్సరంలో పూర్తి చేయకపోతే ఆనాటి మంత్రి జగదీశ్ రెడ్డి రాజీనామా చేస్తాడని చెప్పింద్రు. ఆ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు ఆ పని మొదలుపెట్టలేదన్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పేదంతా అసత్యాలేననీ పేర్కొన్నారు. జిల్లాలో ఇష్టానుసారంగా భూములను, ఇసుకను దోచుకుని ఎడారిగా మార్చిన ఘనత జగదీశ్ రెడ్డికే దక్కుతుందన్నారు. రామన్న పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ భువనగిరి పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

కాయ్ రాజా కాయ్..!

- జిల్లాలో జోరుగా ఐపీఎల్ బెట్టింగ్
- ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పందాలు
- రూ.లక్షలు పోగొట్టుకుంటున్న యువత
- అప్పుల పాలై చివరకు ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లగొండటౌన్



క్రికెట్.. యువతలో ఈ ఆట అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఇదొక క్రేజ్. నిన్నామొన్నటి వరకు కేవలం ఆడుకోవడానికే పరిమితమైన ఈ ఆట ఇప్పుడు బెట్టింగులకు కేంద్రంగా మారింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) పోటీలు ప్రారంభం కావడంతో నల్లగొండ జిల్లాలో బెట్టింగులు జోరందుకున్నాయి. యువతతో పాటు నడివయస్సు వారు సైతం బెట్టింగులకు అలవాటు పడుతున్నారు. ఆన్‌లైన్‌తో పాటు నేరుగా రూ.వేలల్లో బెట్టింగులు వేస్తున్నారు. బెట్టింగుల మాయలో పడి యువత వ్యసనపరులుగా మారుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో అప్పులు చేసి మరీ రూ.వేలల్లో డబ్బులు పెడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. బెట్టింగుల మూలంగా వచ్చే దాని కంటే పోయేదే ఎక్కువ ఉండడంతో అప్పుల పాలవుతున్నారు. ఇంట్లో తెలియకుండా తెలిసిన వాళ్ల దగ్గర అప్పులు చేసి చివరకు నష్టం రావడంతో ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డ సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి.

గ్రూపులుగా ఏర్పడి....

నల్లగొండ జిల్లాలో ఆన్‌లైన్ బెట్టింగులతో పాటు ఆఫ్‌లైన్ బెట్టింగులు కూడా జోరుగా నడుస్తున్నాయి. గతంలో హైదరాబాద్, వంటి నగరాల్లోనే ఈ తరహా బెట్టింగుల సంస్కృతి ఉండగా ప్రస్తుతం జిల్లాతో పాటు మండల కేంద్రాలు, గ్రామాలకు సైతం పాకింది. యువత, నిరుద్యోగులతా గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్ వేస్తున్నారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభానికి ముందే ఓ చోట సమావేశమై బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఒక్కో మ్యాచ్‌పై రూ.1000 నుంచి రూ. 50 వేల వరకు బెట్టింగ్ కాస్తున్నట్లు సమాచారం. మ్యాచ్ టాస్ వేసినప్పటి నుంచి చివరి బాల్ వరకు బెట్టింగ్ తంతు నడుస్తోంది. ఒక్కో బాల్‌పై, ఒక్కో ఓవర్‌పై, ఏ ఆటగాడు ఎన్ని పరుగులు చేస్తాడన్న దానిపై కూడా బెట్టింగులు నడుస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకేంద్రంతో పాటు ఆయా మండలకేంద్రాల్లో యువత, నిరుద్యోగులు ఒకచోట చేరి ఈ తంతు నడిపిస్తున్నారని సమాచారం.

ఇండ్లల్లో తెలియకుండా అప్పులు, అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు....

బెట్టింగులకు బానిసైన యువత ఇంట్లో తెలియకుండానే రూ. లక్షల్లో అప్పులు చేస్తున్నారు. తెలిసిన వారు, తెలియని వారంటూ తేడా లేకుండా అందరి వద్దా అప్పులు చేస్తూ బెట్టింగులకు తగలెడుతున్నారు. చేసిన అప్పులు ఎక్కువై అప్పులు ఇచ్చిన వారు ఇంటి మీదకు రావడంతో బెట్టింగుల బాగోతం బయటపడుతోంది. దీంతో నలుగురికీ తెలిస్తే పరువు పోతుందనే భయంతో తల్లితండ్రులు మూడోకంటికి తెలియకుండా అప్పులు తీర్చేస్తున్నారు. బయట వారి వద్దనే కాకుండా ఆన్‌లైన్ లోన్ యాప్స్‌లోనూ విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆన్‌లైన్ లోన్ యాప్స్ పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి. ఎలాంటి షుర్యిటీ లేకుండా యాప్‌లు లోన్స్ ఇస్తుండడంతో యువత పెద్దమొత్తంలో అప్పులు చేస్తూ తీర్చలేక సతమత మవుతున్నారు. బెట్టింగుల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక యువత, నిరుద్యోగులతో పాటు బానిసలైన నడివయస్సు వారు ఆత్మహత్యలకు పాల్పడ్డ సందర్భాలూ ఉన్నాయి. బెట్టింగుల వల్ల నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నప్ప టికీ పరువు పోతుందనే ఆవేదనతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకు న్నాడని కుటుంబ సభ్యులు చెప్పు కోవాల్సి వస్తోంది.

పట్టుబడితే జైలుకే..జిల్లా ఎస్పీ చందనా దీప్తి



బెట్టింగుల కు బానిసలు అవడం మూలంగా యువత పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుం టున్నారు. తల్లితండ్రులను వేధించి మరీ డబ్బులు తెచ్చి బెట్టింగులు పెడుతున్నారు.ఇది చట్టరీత్యా ఇది నేరం. క్రికెట్ బెట్టింగులపై జిల్లాలోనూ నిఘా పెట్టాం. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులను అప్ర మత్తం చేశాం. యువత బెట్టింగ్ పెడుతూ పట్టుబడినా, బెట్టింగ్ పెట్టినట్లు నిరూపణ అయినా జైలుకు వెళ్లాల్సి వస్తుంది.

రైతులకు నష్ట పరిహారమివ్వాలి

బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష


మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పంట ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా క్వింటాకు 500 బోనస్ వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయం చేయడం నిరసన దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో పండిన పంటలకు మద్దతు ధర కు అదనంగా క్వింటాల్‌కు 500 రూపాయలకు చెల్లించాలని, గ్రామాల్లో పంట నష్టం వివరాలను సేకరించి ఎకరాకు కనీసం 25 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీళ్లను విడుదల చేసి గ్రామాలలో చెరువులు, కుంటలు నింపి ప్రజలకు తాగునీటి అవసరాలకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, డీసీఎంఎస్‌చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జెడ్పీ కో-అప్షన్ మెంబర్ మోషీన్ అలీ, ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ లలిత హాతీరాం నాయక్, అన్నీ మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు అన్నాభిమోజు నాగార్జున చారి, నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి,గడగొజు ఏడుకొండలు, చోవగాని బిక్షం, వీరకోటి రెడ్డి,కట్టా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ

మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికే రైతు దీక్షలు : భూపాల్‌రెడ్డి

నల్లగొండటౌన్ : తెలంగాణలో మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికే రైతు దీక్షలు చేపడుతున్నామని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుందని పేర్కొన్నారు. వరికి రూ.500 బోనస్ ఇవ్వాలని, నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో నిర్వహించిన రైతు దీక్ష లో ఆయన మాట్లాడారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారన్నారు. వారి కుటుంబాలను ఏ మంత్రి కూడా పరామర్శించ లేదన్నారు. పంట నష్టంతో చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ.20 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, కనగల్ ఎంపీపీ కరీమ్ పాషా,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కొండూరి సత్యనారాయణ,బకరం వెంకన్న,కాంచనపల్లి రవీంద్రరావు,ప్రముఖ కవి గాయకుడు చింతల యాదగిరి,కౌన్సిలర్లు యామా కవితా దయాకర్ మారగోని గణేష్,నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కనగల్ నల్గొండ తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు.. అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ ఆలకుంట నాగరత్నం రాజు,పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు, తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్లు,తవిటి కృష్ణ,కందుల లక్ష్మయ్య, సుంకిరెడ్డి వెంకటరెడ్డి..పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దొంతం ఇంద్ర సేనారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్

నకిరేకల్ : సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటకు క్వింటకు రూ .500 బోనస్ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం నకిరేకల్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గస్థాయి రైతు భరోసా నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దేనన్నారు. అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్ల లేక నష్టపోతున్నారని , కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, తలారి బలరాం, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు కొప్పుల ప్రదీప్ రెడ్డి, మారం వెంకట్ రెడ్డి, యానాల లింగారెడ్డి, సిలువేరు ప్రభాకర్, పెండెం సదానందం తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ

దేవరకొండ : నిద్రపోతున్న మొద్దు ప్రభుత్వాన్ని లేపడానికి రైతు దీక్షలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం రైతుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు.రూ .2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు రూ. 15 వేలు, వడ్లకు, మక్కలకు రూ. 500 బోనస్, రైతు కూలీలకు రూ. 12 వేలు, కౌలు రైతుల రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతావత్ బిలియా నాయక్, న్యాయవాది గాజుల ఆంజనేయులు, నాయకులు టీవీఎన్ రెడ్డి ,రాజినేని వెంకటేశ్వరరావు, రాఘవాచారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కి లేదు


చండూరు

చండూరు : ఓటు హక్కు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కి లేదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. శనివారం పార్టీ పిలుపు మేరకు మున్సిపాలిటీ కేంద్రం లో రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి 500 రూపాయలు బోనస్ వెంటనే ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతం లో చండూర్ మున్సిపాలిటీ కి ఎన్నో నిధులు ఇస్తే వాటిని కూడా ఖర్చు చేయలేదని, ఆరోగ్య శ్రీ బిల్లులు ఆపారని పేర్కొన్నారు. పంట ఎండిపోయి నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బూతరాజు దశరథ, నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే ..

నాయకుడు జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు ఎండీజహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల, పట్టణ కమిటీల జనరల్ బాడీ సమావేశం ఆకుల భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను కులాలుగా మతాలుగా విడగొడుతూ మనువాద వారసత్వాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కార్పొరేటు పరం చేస్తుందన్నారు. కార్పొరేట్ ఆర్థిక దుష్ఫలితాలతో పేద, ధనిక వర్గాల మధ్య రోజు రోజుకు దూరం పెరుగుతుందన్నారు. ఆహారపు అలవాట్లపై జాతీయవాదం పేరుతో దళిత, మైనార్టీ వర్గాలపై జరిగిన దాడుల నుండి మణిపూర్‌లో జరిగిన మహిళలను వివస్త్రను చేసిన సంఘటన వరకు రాజ్యాంగ హక్కులను కేంద్రం కాలరాస్తోందని విమర్శించారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండీ జహంగీర్ పోటీ చేస్తున్నారని, నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే వ్యక్తి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, గింజల లక్ష్మి, సాకుంట్ల నరసింహ, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, కొప్పుల అంజయ్య, ఒంటెపాక కృష్ణ, పన్నాల శశికళ, పైల లింగయ్య, మర్రి బక్కయ్య, దోరేపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ కమిషనర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర పౌరసరఫరాల డిప్యూటీ కమిషనర్ పద్మజ శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చేసిన ఏర్పాట్లపై సంతృప్తి చెందారు. పీపీసీ నిర్వహించే వారికి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత ట్యాగ్ చేయబడిన మిల్లులకు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లాలో 370 పీపీసీ సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు రూ. 40 లక్షలు రైతుల ఎకౌంట్లో జమ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా నల్లగొండలోనే కనకమాలక్ష్మి, సాయి వెంకటేశ్వర రైస్ మిల్లులను తనిఖీ చేశారు. కమిషనర్ ఆదేశానుసారం బాయిల్డ్ రైస్ త్వరితగతిన పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుడు లచ్చయ్య మృతి

నవతెలంగాణ- కేతపల్లి

మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గద్దపాటి లచ్చయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.గ్రామ పంచాయతీ తరపున వారి అంత్యక్రియలకు ఖర్చు నిమిత్తం అతని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. శ్రీనివాసరావు , ఏపీఓ సురేందర్ , పంచాయతీ కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కారోబార్ గందమల ఆశీర్వాదం, పంచాయ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నేరేడుచర్ల



స్థానిక పెద్ద మసీదులో రంజాన్ పవిత్రమాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు జనసేన హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వర రావు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమత బేధాల్లేకుండా భారతీయులంతా కలిసిమెలిసి ముందుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు కొమ్మరాజు శ్రీను, సాయి చరణ్,వాసునాయుడు, మచ్చ పవన్ ,కల్యాణ్,రెహమతుల్లా, ఫయిూమ్, ముస్లింమతపెద్దలు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు, కుంటలను నింపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు

నవతెలంగాణ-చిలుకూరు

నాగార్జునసాగర్ నీటితో మండలంలోని చెరువుల కుంటలను నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని బేతావోలు గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.వర్షాభావ పరిస్థితులలో సాగర్ శ్రీశైలం ప్రాజెక్టులు నిండకపోవడం తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడిందన్నారు.సాగర్‌నీటితో చెరువులు,కుంటలను నింపితే కొంతవరకు తాగునీటి సమస్య పరిష్కరించబడుతుందన్నారు.ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో మంచినీటిఎద్దడిని నివారించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి నాగాటి రాములు, వ్యవసాయకార్మికసంఘంజిల్లా ఉపాధ్యక్షులు నారసానివెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, లింగయ్య, పిల్లివీరమల్లు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మున్సిపల్‌చైర్‌పర్సన్‌గా శాగంటి అనసూయ

- వైస్‌చైర్‌పర్సన్‌గా కేసిడి సరళ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో శనివారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ సమక్షంలో మున్సిపల్ చైర్మెన్, వైస్‌చైర్మెన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్‌గా 8వ వార్డుకు చెందిన శాగంటి అనసూయ రాములు, వైస్‌చైర్‌పర్సన్‌గా ఏడోవార్డుకు చెందిన కేసిడి సరళ యాదవరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తిరుమలగిరి మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా, మాజీ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ పదవికి రాజీనామా చేశారు.ఉన్న 15 మంది కౌన్సిలర్లలో ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పోగా ఎక్స్‌అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే మందులసామేలుతో కలిపి 13 మందితో గతనెల 20న అవిశ్వాసం నెగ్గిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో నూతనచైర్మెన్, వైస్‌చైర్మెన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆర్డీవో వేణుమాధవ్ తెలిపారు.అనంతరం గెలుపొందిన చైర్మెన్,వైస్‌చైర్మెన్లకు నియామకపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీని జిల్లాల్లోనే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని, ప్రజలతో పాటు గ్రామ, మండల, మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్,వైస్‌చైర్‌పర్సన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే మందుల సామేలుకు ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే, కౌన్సిలర్ల సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్, మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, నాయకులు పేరాల వీరేష్, ధరావత్ జిమ్మిలాల్,ఫత్తేపురం సుధాకర్ పాల్గొన్నారు.





బీటీ రణదివే స్ఫూర్తితో మతన్మోదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

భారత కార్మిక ఉద్యమ మహోపాధ్యాయుడు బీటీరణదివే స్ఫూర్తితో మతన్మోదవిధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రణదివే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితో దేశంలో కార్మికసంఘాన్ని నిర్మించి అవిశ్రాంత పోరాటం చేశారని కొనియాడారు.రానున్న ఎన్నికల్లోకేంద్రంలోని బీజేపీ ప్రభు త్వాన్ని ఇంటికి పంపిస్తే తప్ప దేశానికి రక్షణ ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల వెంకన్న, జే.నర్సింహారావు, వీరబోయిన రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

కోదాడరూరల్ : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి బీటీ రణదీవే అని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు అన్నారు.పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బీటీ రణదీవేచిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మన్యం లింగయ్య, వెంకన్న ,ఉపేందర్,వీరబాబు, రామకృష్ణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'సాగర్ నీటితో నియోజకవర్గ చెరువులు నింపాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వచ్చే నీటిని నియోజకవర్గంలో ఉన్న చెరువులు, కుంటలను నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలో సీపీఐ(ఎం), రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజులుగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి ఖమ్మం జిల్లా పాలేరుకు తాగు,సాగునీరందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాల్వ మీద పోలీసులను, రెవెన్యూ అధికారులను కాపలా ఉంచి ఇక్కడున్న నీటిని అక్కడకు తరలించడం దారుణమన్నారు.నియోజకవర్గంలో బోర్లు,బావులు, చెరువుల్లో భూగర్భజలాలు ఎండిపోయాయన్నారు.కనీసం పశువులకు తాగేందుకు మంచినీళ్లు దొరకడం లేదన్నారు.దీంతో పశువులను కబేళాలకు తరలిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండవెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, నడిగూడెం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కౌలుదారు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్‌సైదా, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిశోర్, ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.



వక్ఫ్‌బోర్డు భూమి ఆక్రమణపై న్యాయపోరాటం చేస్తాం

- ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ఫైర్‌స్టేషన్ వెనుక ఉన్న వక్ఫ్‌బోర్డు భూమి ఆక్రమణపై రాష్ట్రవ్యాప్త ధర్నాలతో పాటు న్యాయపోరాటం చేస్తామని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు అవసరమైతే అవాజ్ రాష్ట్ర కమిటీతో కలిసి హైదరాబాద్‌లోని వక్ఫ్‌బోర్డు ఆఫీస్ ముట్టడి చేస్తామని పేర్కొన్నారు.పీర్ల కొట్టంకు సంబంధించిన సర్వేనెంబర్ 639 విస్తీర్ణం 1,20 గుంటల భూమి వక్ఫ్‌బోర్డు గెజిట్‌గా నమోదై ఉన్నదని తెలిపారు. సర్వే కమిషన్ రిపోర్ట్ కూడా నమోదైనదని వివరించారు.రెవెన్యూ రికార్డులో కూడా ఇనాంల్యాండ్‌గా పీర్ల కొట్టం ఉన్నదని, దీనికి సంబంధించి ఓఆర్‌సీ సర్టిఫికెట్ పీర్లకొట్టం పేరు మీద ఇవ్వడం జరిగిందని తెలిపారు.గతంలో కూడా లోకాయుక్త ఆదేశాలతో 639 సర్వేనెంబర్ రెవెన్యూ ,వక్ఫ్‌బోర్డు వారు సంయుక్తంగా సర్వే చేశాయన్నారు.కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, జిల్లా సర్వేయర్, మండల సర్వేయర్ల సర్వే రిపోర్ట్ ప్రకారం 639 సర్వే నెంబర్‌ను వక్ఫ్‌బోర్డుగా గుర్తించామని తెలిపారు.1952 కాసరపహాణీలో పీర్లకొట్టం ఇనామ్‌ల్యాండ్‌గా నమోదైనదని పేర్కొన్నారు.అదేవిధంగా ధరణిలో కూడా 639 సర్వే నెంబర్‌లోని భూమి పీర్లకొట్టం వక్ఫ్‌భూమిగా ఉందన్నారు.కాగా గట్టిగొర్ల సత్యనారాయణ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ క్రియేట్ చేసుకుని, ఈ భూమికి సంబంధం లేని యూసుఫ్‌కు నుండి 30 గుంటలు కొనుగోలు చేసినట్టుగా భూమికి హైకోర్టు ద్వారా డాక్యుమెంట్ అమలు చేసుకోవడానికి ఉత్తర్వులు తెచ్చుకోవడం వక్ఫ్‌బోర్డుకు వ్యతిరేకమని పేర్కొన్నారు.తెచ్చిన డాక్యుమెంట్‌కు పీర్ల కొట్టం సర్వేనెంబర్‌కు సంబంధం లేదని విమర్శించారు.గత ప్రభుత్వం వక్ఫ్‌భూముల పరిరక్షణకై సీబీసీఐడీతో ఎంక్వయిరీ చేయించినప్పుడు కూడా ఈ భూమిని కూడా విజిట్ చేశామని తెలిపారు.వక్ఫ్‌భూములను అమ్మకూడదు..కొనకూడదని, చట్టం ఉండగా కొంతమంది అక్రమ కాగితాలను సృష్టిస్తూ భూములు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.రూ.కోట్ల విలువ చేసే భూమిని కాజయాలని చూస్తూ అక్రమంగా ప్రయివేట్ బౌన్సర్లతో ఫినిషింగ్ చేస్తూ భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డ్ సీఈవో, కలెక్టర్, ఆర్డీవో, సబ్ రిజిస్టర్‌లు ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు త్వరలో అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

మాదిగలను మోసగిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-కోదాదరూరల్



ప్రస్తుత పార్లమెంట్ 12 నియోజకవర్గాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, కోటేష్ అన్నారు.శనివారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గతంలో రేవంత్‌రెడ్డి , జడ్పీటీసి స్థాయి నుండి ఎమ్మెల్యే,ఎంపీ,నేడు ముఖ్యమంత్రి వరకు మాదిగలు అండగా ఉన్నారని పలు మార్లు చెప్పి నేడు 12 శాతం ఉన్న మాదిగ సామాజిక వర్గానికి ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాన్ని యావత్ మాదిగ జాతి గమనించాలని అవేదన వ్యక్తం చేస్తూ, మన జాతికి అన్యాయం చేయాలనుకునే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రాజకీయ భవిష్యత్ లేకుండా చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి సత్యరాజు మాదిగ, జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ, చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి బాబు మాదిగ, అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్ మాదిగ, చిలుకూరు మండల ఉపాధ్యక్షులు మెరిగ రామారావుమాదిగ, పట్టణ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు బచ్చలకూరివెంకన్న, ఇరుగు శ్రీరాములు, ఏపూరిగోపి, కుడుముల వెంకట్, రాయల గోపి, కొండపల్లి సూరి బాబు, పిచ్చయ్య పాల్గొన్నారు.

ఓటుహక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని ఎస్సై జూకురుసైదులు అన్నారు.శనివారం మండలపరిధిలోని ఎర్రపహాడ్, మిర్యాల గ్రామాలలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.ఓటు ఒక వజ్రాయుధం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి,40 మంది సీఐఎస్ఎఫ్ ఫోర్స్ సభ్యులు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

'రసాయన రహితంగా కూరగాయలు సాగు'

నవతెలంగాణ-కోదాడరూరల్

రసాయన రహితంగా కూరగాయలు సాగు చేయొచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య (గోపి) తెలిపారు.శనివారం మండల పరిధిలోని మంగళతండాలో కూరగాయలు సాగుచేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కల్పించి మాట్లాడారు. రోజురోజుకు రసాయన ఎరువులను వాడడంతో నేలలో సారం తగ్గుతుందన్నారు.చీడ పీడలు ఆశించడంతో పాటు రసాయన పురుగుమందులను ఉపయోగించడంతో మధుమేహం, రక్తపోటు, గుండెపోటు, క్యాన్సర్ సోకుతున్నా యన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బాలు, వెంకటేశ్వర్లు, సైదా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి

ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం వి.మల్లేశం కోరారు.శనివారం ఆయన మండలంలోని అడివెంల, రామన్నగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఓ రామస్వామి, సీసీలు నగేశ్, పద్మావతి, వీఓలు ఈగ మాధవి, మచ్చ పూలమ్మ ఆవుల భవాన్ని, మారిపెద్ది మంగమ్మ ఆవుల విక్రమ్, లింగయ్య, నాగరాజు, మమత, సరిత, రైతులు పాల్గొన్నారు.

వడదెబ్బతో హమాలీ మృతి



నవతెలంగాణ-మునగాల

వడదెబ్బతో హమాలీ మృతి చెందిన సంఘటన మండలంలోని కొక్కిరేణి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం..గడ్డం శ్రీను(45) హమాలీ.హమాలీ పని చేస్తుండగా అస్వస్థతకు గురయ్యాడు.ప్రాథమికంగా చికిత్స అందించినా ఫలితం లేకపోయింది.ఇదే గ్రామానికి చెందిన వీరబోయిన సైదులు(44) కూడా శుక్రవారం పశువుల మేపేందుకు వెళ్లి వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుల కుటుంబాలను సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు పరామర్శించారు.బాధిత కుటుంబాలను ఓదార్చారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు.

మంచినీటికి ప్రజలు ఇబ్బందుల్లేకుండా చూడాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామాల్లో మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు అన్నారు.శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో బోర్లు,మోటార్‌లు మరమ్మతులకు గురైతే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు.అవసరమైతే ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.ఉపాధి హామీపనులు ఉష్ణోగ్రత పెరగక ముందే పూర్తి చేయించాలన్నారు.పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. సమావేశాలకు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రామచంద్రరావు, వైస్‌ఎంపీపీ లిక్కి గురవమ్మ, ఏవో పాలెం రజిని, పంచాయతీరాజ్ ఏఈ రాము, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాచ కొండ సత్తయ్య (85) అనా రోగ్యంతో శనివారం మృతి చెందారు.ఆయన మృత దేహంపై జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి అవిరెఅప్పయ్య ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బతికారని, ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీని వీడలేదన్నారు.మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సామిరెడ్డి, దామోదర్‌రెడ్డి,బెల్లంకొండవెంకటేశ్వర్లు, గుండుఅబ్బయ్య, గుండు, రమేష్,లింగయ్య పాల్గొన్నారు.

దొంగతనానికి యత్నం

- మహిళ ఎదురుతిరగడంతో పరారైన దొంగ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్న ఇరువంటి. శ్రీపాదశర్మ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి శ్రీపాదశర్మ భార్య అరవింద మెడలోని బంగారు పుస్తెలతాడును గుంజుకునేందుకు ప్రయత్నించగా ఆమె ఎదురించడంతో పరారయ్యాడు.ఆమె తెలిపిన వివరాలు ప్రకారం.. శ్రీపాదశర్మ దేవాలయంలో పూజకు వెళ్లగా ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో అరవింద ఉండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తనకు చెవుడు అంటూ కాగితం మీద ఏదో రాసుకొని వచ్చి చూపించే ప్రయత్నం చేశాడు.ఎవరు నువ్వు అని ప్రశ్నించగా గేటు వద్దకు వెళ్లాడు. బయటకు వెళ్ల అనే చెప్పే లోగా ఒక్క ఉదుటున మీదకు వచ్చి గొలుసు దొంగలించే ప్రయత్నం చేశాడు.అక్కడే ఫైబర్ స్టూల్ ఉండడంతో అమె అది అందుకొని స్టూల్ తీసుకొని అరుస్తూ అతని మీద దాడికి దిగింది.కేకలు వేయడంతో పరిసర ప్రాంత మహిళలు అక్కడికి రావడంతో గుర్తు తెలియన వ్యక్తి పరారయ్యాడు. ఎలుగు చొక్కా కండ్లజోడు ధరించి ఎత్తుగా ఉన్నాడని తెలిపారు.మరికొందరు ఇళ్లలోకి కూడా వెళ్లడంతో మహిళలు తలుపులు తీయకుండానే అతన్ని బెదిరించడంతో వెళ్లిపోయాడు.విషయం తెలుసుకున్న నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ నేరేడుచర్ల విద్యానగర్ లోని పలు ఇళ్లలోకి ఆగంతకుడు వెళ్లినట్లు సమాచారం రావడంతో విచారిస్తున్నారు.సీసీ కెమెరాల పుటేజ్‌లు పరిశీలిస్తున్నారు.

శ్రీ కోదండ రామాలయం ప్రతిష్ఠ మహోత్సవం కరపత్రం విడుదల

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం కరపత్రాన్ని శనివారం ఆలయ కమిటీ విడుదల చేసింది.పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో దాతల సహకారంతో సుమారు రూ.4కోట్లతో నిర్మించిన కోదండ రామాలయం ప్రతిష్ఠాపన ఈనెల 19, 20, 21వ తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, కొణతం సత్యనారాయణరెడ్డి, రాచకొండ రామమోహన్‌రావు,రాచకొండ నాగమాధవ్, నాగండ్ల శ్రీధర్, రాగిరెడ్డి గోపాలరెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, పులిజాల రమణారావు, ఉప్పల కృపాకర్, మురారి శెట్టిరమేష్,గోళ్ళ సుధాకర్,టీఎస్.స్వామి, యూగా శ్రీనివాసరావు, దొంతిరెడ్డి రమణారెడ్డి, మానుకొండ రాంరెడ్డి, జింకల భాస్కర్ పాల్గొన్నారు.



ఫొటోగ్రఫీ రంగానికి రవి చేసిన సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫొటోగ్రఫీ రంగానికి రవి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు ఫొటోగ్రాఫర్లు తెలిపారు. పట్టణానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ గుండు రవి శుక్రవారం ఖమ్మం జిల్లా ముదిగొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శనివారం పట్టణంలోని వారి నివాసానికి తీసుకువచ్చారు. కాగా విషయం తెలుసుకున్న తోటి ఫొటోగ్రాఫర్లు పట్టణంలో ద్విచక్ర వాహనర్యాలీ నిర్వహిస్తూ ఫొటోగ్రాఫర్ రవి అమర్ హై అంటూ నినాదాలు చేశారు.అనంతరం వారి మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యుల రోదనలు చూసి అక్కడ ఉన్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు.ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు జెమిని నరేష్, రామకృష్ణారెడ్డి, మరికంటి లక్ష్మణ్ సప్తగిరి,బసవయ్య,శేఖర్,వర్మ, ఎస్ఎస్.శ్రీను, ఉపేందర్, దస్తగిరి, స్వామి, ప్రభాకర్,ఉప్పతల. శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలంలోని నెమ్మికల్‌లో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన పూడూరి సైదులు కుటుంబానికి 1992-93 సంవత్సరంలో 10 తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రులు రూ.36,500 నగదును భార్య రాజ్యలక్ష్మికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బయ్యా మల్లయ్యయాదవ్, గజవెల్లిఉప్పలాచారి,జటంగిరామనర్సయ్య, రేపాక పద్మ బిజిగకళమ్మ,ధరావత్‌హన్మంతు,జానకిరాములు,పరమాత్మ, సత్య నారాయణ,బెల్లంకొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు జరిగేంత వరకు పోరాడ్తాం

నవతెలంగాణ-కోదాదరూరల్

రైతులకు మేలు జరిగే దాకా బీఆర్ఎస్ పోరాడుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.పట్టణంలోని రంగాథియేటర్ చౌరస్తాలో రైతు నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ 25 వేల పరిహారం వెంటనే అందించాలని కోరారు.కాంగ్రెస్ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, మండలనాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

విజ్ఞానవిహారయాత్రలకు వెళ్లిన ఆదర్శ పాఠశాల

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్‌స్కూల్ పీఎంశ్రీ స్కూల్‌కు ఎంపికైంది.అందులో భాగంగా పీఎంశ్రీ స్కూల్‌కు ఎంపికైన పాఠశాలలకు ఉచితంగా ఎక్స్‌పోజర్ విజిట్ అవకాశం కల్పించడం జరిగుతుంది.ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా తెలంగాణ మోడల్‌స్కూల్ అనంతారం విద్యార్థులు, ఉపాధ్యాయులంతా శనివారం హైదరాబాదులోని నెహ్రూ జువాలజికల్ పార్క్, సాలర్‌జంగ్ మ్యూజియంలను విజిట్ చేయడం జరిగింది.ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ ఎక్స్‌పోజర్ విజిట్స్ వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, చారిత్రకనేపథ్యం,మానసికోల్లాసం పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గామాతా సేవ మందిరానికి ఎమ్మెల్యే విరాళం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని దిర్శినపెల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న దుర్గామాత సేవా మందిరానికి తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందులసామేలు రూ.25వేలను తుంగతుర్తి మార్కెట్ కమిటీచైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి శనివారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఏఎంసీ చైర్మెన్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం శాసనసభ సభ్యులు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పాండవుల లింగయ్య, సీనియర్ నాయకులు అయోధ్య అశోక్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-చిలుకూరు

తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ బహిరంగసభకు మండలంలోని 17 గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు శనివారం భారీగా తరలివెళ్లాయి. పార్టీ కోసం మండేఎండలను సైతం లెక్కచేయకుండా బహిరంగ సభకు వెళ్లారు.

నూతనకల్:మండల కేంద్రంతో పాటు మండలపరిధి లోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు తుక్కుగూడలో జరుగు తున్న కాంగ్రెస్ జనజాతర బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లాయి.ఈ సందర్భంగా తుంగ తుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి జెండాఊపి వాహనాలను ప్రారంభించారు.సభకు తరలివెళ్లిన వారిలో మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,జిల్లా నాయకులు కట్టమల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,లింగాల రామచంద్రయ్య, నాయకులు గుర్రం సత్య నారాయణ, పసుల రవియాదవ్, లింగాల వెంకన్న, అనంతుల వెంకన్న, నాగలింగం,అబ్బాస్ ఉన్నారు.



నూతనకల్‌లో..

మద్దిరాల: హైదరాబాద్‌లో జనజాతర బహిరంగసభకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి.తరలివెళ్లిన వారిలో అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



చిలుకూరులో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఏప్రిల్ 07, 2024 | www.navatelangana.com

కలిసికట్టుగా ఎన్నికలు విజయవంతం చేయాలి: ఆర్డీఓ



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా విజయవంతం చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో ఈ శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2024 లోకసభ ఎన్నికలను ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితులు కల్పించాలన్నారు. వివిధ శాఖ అధికారులు సమన్వయంతో ఎన్నికలు విజయవంతం చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఇన్చార్జి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, ట్రైనింగ్ అధికారులు డాక్టరు. రామరాజు, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

చల్ల చల్లగా... భలే రుచిగా !



నవతెలంగాణ-బొమ్మలరామారం

జిల్లా కేంద్రంలో తాటి ముంజలు అమ్మకాలు జోరందుకున్నాయి. వేసవిలో ఎండలు ముదురుతుండగానే.. శరీరానికి చలువ చేసే ముంజలు వచ్చేశాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి కొందరు గౌడ్ కులస్తులు నేరుగా ముంజలను తీసుకొస్తుండగా. ఇంకొన్ని చోట్ల ఇతరులు సైతం గౌడ్‌ల నుంచి కొనుగోలు చేసి జిల్లా కేంద్రంలో పలుచోట్ల రోడ్లపై డజన్ రూ.100 చొప్పున వీటిని విక్రయిస్తుండంగా.. ఎండాకాలంలో మాత్రమే లభించే ముంజల కొనుగోలుకు జనం ఆసక్తి కనబరుస్తున్నారు.

బీటీ రణదివే స్ఫూర్తితో పోరాడాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-రామన్నపేట

కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే బీటీ రణదివేకు మనమిచ్చే ఘనమైన నివాళి అని, బీటీ రణదివే స్ఫూర్తితో పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. భారత కార్మిక ఉద్యమ నేత బీటీ రణదీవె 34 వ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటి రణదివే దేశ వామపక్ష ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన కార్మికోద్యమ సారథి అన్నారు. సీఐటీయూ వ్యవస్థాపక సభ్యులుగా ఉండి అనేక కార్మిక పోరాటాలకు, వేతన చట్టాలకు సారథ్యం వహించారన్నారు. శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని, యాజమాన్య దోపిడీ అరికట్టాలని, కార్మికులను కూడగట్టి ఉద్యమించాడన్నారు. చివరి దాకా పీడిత ప్రజల గొంతుకై నిలిచాడన్నారు. అనేక ఉద్యమాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ నూతన లేబర్ కోడ్‌ను ఆచరణలోకి తెచ్చి సంఘటితంగా పోరాడకుండా కుట్రపన్నుతుందన్నారు. దేశ రాజకీయాలను పెట్టుబడిదారులు శాసిస్తూ పాలకులను తమ గుప్పిట్లో పెట్టుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతిపరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. బి.టి రణదివే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, మండల నాయకులు వంగాల మారయ్య, నకిరెకంటి రాము, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతును పార్లమెంటుకు పంపాలి



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్వార్థ, అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించి, ప్రజా సమస్యలపై పోరాడే ప్రజా గొంతు సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం కోరారు. శనివారం మండలంలోని మొరిపిరాల, మోదుగుకుంట, కొరటికల్, గ్రామాలలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవకాశవాదరాజకీయ నాయకులు చూపే ప్రలోభాలకు మోసపోకుండా, ఐదేండ్లు మన భవిష్యత్తును నిర్ణయించి ఓటును ప్రజా సంక్షేమం కోసం పోరాడే సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో జహంగీర్ ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, అంజయ్య ఇంద్రారెడ్డి, జహంగీర్, వెంకటమ్మ, ఎస్ వెంకట్ రెడ్డి, ఎస్ దశమ్మ, నరసయ్య, ఎస్ కర్ణ, రాములమ్మ, మల్లయ్య, ఎం మానస, ఎం అండమ్మ, డి శోభక్క పాల్గొన్నారు.



రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-బొమ్మలరామరం

పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి, బోర్లు, బావులు ఇంకిపోవడంతో ఎంతో కష్టపడి రైతులు సాగుచేసిన వరి పొలాలు, ఎండిపోయాయన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాలలో కరువు పర్యటనలు చేసి ఎకరాకు 20వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా రెండు లక్షల రుణమాఫీని వెంటనే ప్రకటించాలని, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర వచ్చే విధంగా చూడాలని, రైస్ మిల్ యజమానుల అక్రమ దోపిడీలను అరికట్టి రైతులకు మద్దతు ధర చెల్లించే విధంగా చూడాలని, రైతులను ఇబ్బందులకు గురి చేసే రైస్ మిల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు బ్రహ్మాచారి మధు పోచయ్య బాల్ నరసింహ దేవేందర్ కిష్టయ్య పున్నమ్మ నరసమ్మ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం

- దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్



నవతెలంగాణ-భువనగిరి

ఈ దేశ మూలవాసులైన దళితులపై దాడులను తీవ్రతరం చేసిన బీజేపీని రాబోయే ఎన్నికల్లో ఓడిద్దామని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పిఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యాలయంలో కాశపాక దయాకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో మత సామరస్యం తీవ్రంగా దెబ్బతిని, దళితుల పైన దాడులు పెరిగాయన్నారు. అంతేగాక మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని తన గుప్పట్లోకి తీసుకుని, స్వతంత్ర న్యాయవ్యవస్థ అస్తిత్వం కూడా ప్రమాదంలో పడిందన్నారు. దేశంలో 20 శాతం దళితులు ఉండగా వారికి బడ్జెట్లో కేటాయింపులు 20 శాతం ఎందుకు కేటాయించట్లేదని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎందుకు రద్దు చేశారో చెప్పాలన్నారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సిలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, ఉప్పుల శాంతి కుమార్,ఇంజా హేమలత,కొమ్ము బాలు నరసింహ, చుక్క చంద్రశేఖర్, జయమ్మ పాల్గొన్నారు.

మృతిచెందిన పశువులు

- రైతును ఓదార్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని కాచారంలో ఓ రైతుకు చెందిన ఒక ఆవు, ఒక గేదె, రెండు దూడలు మృతి చెందగా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రైతును ఓదార్చారు. సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దడిగ మల్లయ్య రైతుకు సంబంధించిన ఒక ఆవు, ఒక గేదె, రెండు దూడలు మృతిచెందాయి. మరణించిన పశువులను వెటర్నరీ డాక్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి, నాలుగు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఆ మరణించిన పశువులను ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చూసి రైతును ఓదార్చి ఘటన ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.

స్పెషల్ అసిస్టెంట్లకు టీఏ, డీఏ ఇవ్వాలి

- ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-భువనగిరి

పదవ తరగతి పేపర్ల మూల్యాంకనంలో పాల్గొంటున్నటువంటి స్పెషల్ అసిస్టెంట్లకు టిఏ, డిఏ ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. దివ్య బాల విద్యా మందిర్ అనాజిపురం, భువనగిరిలో జరుగుతున్న మూల్యాంకన కేంద్రంలో భోజన విరామ సమయంలో నిరసన తెలిపి జిల్లా విద్యాధికారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకత్వం మాట్లాడుతూ మూల్యాంకనానికి స్పెషల్ అసిస్టెంట్లను ఎనిమిది కిలోమీటర్ల పరిధిలోపు మాత్రమే అపాయింట్ చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి తీసుకున్నారు, అందువల్ల వారికి టిఎ, డిఏ ఇవ్వాలని, స్క్రూటినీ చేసిన పేపర్ల వారిగా రెమునరేషన్ చెల్లించాలని, గత సంవత్సరం మాదిరిగా కాకుండా రెమినరేషన్ ఈ సంవత్సరం వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మెతుకు సైదులు, వనం వెంకటేశ్వర్లు, పెంటయ్య, కల్లూరి రమేశ్, మమత, నరేష్ పాల్గొన్నారు.

వరి ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలి



- మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి నిరసన

నవతెలంగాణ-భువనగిరి

రైతుల పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటూ రూ.500 బోనస్‌ను చెల్లిస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు పండించిన వరి పంటకు తక్షణమే మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ను కలిపి చెల్లించాలన్నారు. లేనియెడల రైతులకు మద్దతుగా ఇలాంటి నిరసన కార్యక్రమాలతో పాటు మునుముందు రైతుల కోసం ఎంత దూరమైనా పోరాడడానికి ప్రతిపక్ష పార్టీగా నేను ముందు ఉంటానని తెలిపారు. ఎండిపోయిన ప్రతి ఎకరాకు రూ.25 వేల ప్రభుత్వ యంత్రాంగంతో పరిశీలించి నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే అందచేయాలని కోరారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్లు మాట్లాడారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అని చెప్పుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి రాష్ట్ర నాయకులు జడల అమరేందర్ గౌడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, వివిధ మండలాల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, తుమ్మల వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, రాచమల్ల రమేష్, ఇట్టబోయిన గోపాల్ పాల్గొన్నారు.

నేను ఓడిపోవడం కూడా మంచిదయింది..

గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓడిపోవడం కూడా మంచిదైందని తన వారు ఎవరో, బయట వారు ఎవరో తెలిసిపోయిందని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విమర్శనాస్త్రాలు అందించారు. ప్రజా సమస్యల కోసం ప్రతిపక్ష నాయకులుగా ఉండి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

మహనీయుల జయంతి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ఈ నెల 14న నిర్వహించనున్న భీమ్ యాత్రను విజయవంతం చెయ్యాలని శనివారం భువనగిరి పట్టణం తారక రాంనాగర్, బంజారాహిల్స్, కాలనీలలో మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడారు. నిన్నటి నుండి 14 వ తేదీ వరకు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మహనీయుల జయంతి కార్యక్రమలను విజయవంతం చేసి ప్రతి ఒక్కరికి అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలి ప్రతి ఒక్కరి ఇంట్లో భారత రాజ్యాంగం పుస్తకం ఉండాలన్నారు. ఈ నెల 14న జరుగుతున్న భీమ్ యాత్ర లో ప్రతి ఒక్కరు పాల్గొని మన శక్తి ప్రదర్శన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణోత్ వెంకట్ నాయక్, ఈరపాక నర్సింహ, బర్రె నరేష్, మెడి కొటేష్, వెంకట్ నాయక్ పడిగల ప్రదీప్, దిరవత్ రాజేష్, కాళీ నాయక్, సిర్పంగా శివలింగం ఇటుకల దేవేందర్, కర్తల శ్రీనివాస్, బర్రె నగేష్, పిన్నింటి స్టాన్లీ, కొండమడుగు అశోక్‌లు పాల్గొన్నారు.

మద్దతు ధర కోరుతూ బీఆర్ఎస్ నిరసన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇస్తామన్న మద్దతు ధర, అధనపు బోనస్ రూ.500 లను చెల్లించాలని కోరుతూ.. ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం బీఆర్ఎస్ మండల పట్టణ కమిటీల సమక్షంలో తెలియజేశారు. ఈ సీజన్లో ధాన్యానికి ప్రతి కింటాకు 500 రూపాయల బోనస్ తక్షణమే అమలు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనువాసు, పుట్ట మల్లేష్, ఆలేరు మున్సిపల్ చైర్మన్‌వస్పరి శంకరయ్య పార్టీ మాజీ సర్పంచ్లు, దాసి సంతోష్, ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఏసురెడ్డి మహేందర్ రెడ్డి, చామకూర అమరేందర్ రెడ్డి, వోర్ష శోభన్ బాబు, గ్యాదపాక నాగరాజు, మొరిగాడి వెంకటేష్, పాపాట్ల నరహరి, బింగి రవి, మామిడాల ఆంజనేయులు, పత్తి వెంకటేష్, జంగా స్వామి, మునిపెల్లి బిక్షపతి, చీమ్మి శివమల్లు, జుకంటి ఉప్పలయ్య బాకీ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గుర్రం కృష్ణ

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ తైక్వాండో ఐసోసియేషన్ ఎన్నికలు నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం శనివారం నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మాల్క కొమరయ్యను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుర్రం కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టైక్వాండోస్సోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల పరమేశం ఏర్పుల శివప్రసాద్ టి మల్లేష్ గౌడ్ పి సుధాకర్ బాలయ్య ప్రఫుల్ రెడ్డి లు గుర్రం కృష్ణ అభినందించారు.

తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు కలగరాదు

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే



నవతెలంగాణ-భువనగిరి

తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్షేత్ర స్థాయిలో పరిష్కమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మున్సిపల్ కమిషనర్లు, ఆర్‌డబ్లుఎస్ ఇంజనీర్లతో ఎంపీడీఓలు, ఎంపీవోలతో మండలాలు, మున్సిపాలిటీల వారీగా తాగునీటి పంపిణీ, సరఫరా, పనుల మరమ్మత్తులపై సమీక్షించారు. మిషన్ భగీరథ సరఫరా, పవర్ బోర్లు, చేతి పంపులే కాకుండా ప్రతి గ్రామంలో వార్డులో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పెట్టుకోవాలన్నారు. రోజువారి పంపిణీ చేసేందుకు తగిన విధంగా సరఫరా ఉండాలన్నారు. తేడా ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలన్నారు. సరఫరాలో సమస్యలుంటే గుర్తించాలని, ప్రతి ఒక్క ఇంటికి తాగునీటి సరఫరా కావాలని ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో పేర్కొన్న విధంగా త్రాగునీటి సమస్యలు రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన ముఖ్యమని, గ్రామాలలో, అర్బన్ వార్డులలో ఏ ఒక్క బోరు కూడా పనిచేయకుండా ఉండకూడదని ఆదేశించారు. ఎస్డిఎఫ్ ప్రత్యేక అభివృద్ధి నిధులు, గ్రామపంచాయతీ నిధులు, సంబంధిత శాఖల నిధులు బోర్లు, పైప్ లైన్ల మరమ్మతులకు వినియోగించుకోవాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, సమస్యలు వస్తే అధికారులందరూ సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ప్రజలకు తాగునీటిని అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి పంపిణీ, సరఫరా, మరమ్మత్తుల వివరాల ప్రతి అంశాన్ని నమోదు చేయాలని, రోజు వారి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఆర్‌డబ్లుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణయ్య, పాల్గొన్నారు.

కురుమలకు అన్ని రంగాల్లో సమాన వాటా దక్కాలి



నవతెలంగాణ-రాజపేట

కురుమలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన వాటా దక్కాలని మండల కురుమ సంఘం అధ్యక్షునిగా వస్పరి సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని భజన మందిరంలో సమావేశమై మండల కురుమ సంఘం అధ్యక్షునిగా వస్పరి సుధాకర్‌ను ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. గౌరవ సలహాదారులుగా జూకంటి ప్రవీణ్ కుమార్, మీసా బాల మల్లయ్య, చిన్నం బాలరాజ్, గౌరవాధ్యక్షులుగా పుప్పాల నరసయ్య, గౌర బక్కయ్య, పోసుకొండ రాములు, ఉపాధ్యక్షులుగా, గవ్వల సిద్దేశ్వర్ ,రేగు సిద్దులు, బల్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బింగ్గి కరుణాకర్, సహాయ కార్యదర్శులుగా పోసిగొండ కిష్టయ్య, ఏమ్మ భాస్కర్, కార్యదర్శులుగా మైల మల్లేశం, జన్నే సిద్దులు, కోశాధికారిగా బోడ పట్ల అశోక్, యువజన విభాగం అధ్యక్షులు కాకర్ల ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రావుల ఉపేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బాలకృష్ణ



నవతెలంగాణ-రాజపేట

మండల పరిధిలోని నమీల గ్రామానికి చెందిన టీఆర్ఎస్వీ ఆలేరు నియోజకవర్గ సెక్రటరీ జనరల్ మోత్కుపల్లి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించారు. కేసీఆర్ ను కలువడం తనకేంతో సంతోషంగా గర్వంగా ఉందన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం



- మొదటి అదరపు జిల్లా న్యాయమూర్తి కే మారుతీ దేవి

నవతెలంగాణ-భువనగిరి

ఆరోగ్యంపై అవగాహన అందరికి అవసరం అని మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి కె .మారుతీ దేవి అన్నారు. శనివారం జిల్లాన్యాయసేవాధికార సంస్థ, యాదాద్రి-భువనగిరి ఆధ్వర్యంలో భారత రెడ్ క్రాస్ సొసైటీ మరియు జిల్లా వైద్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన ప్రజారోగ్య సమస్యలు, పరిష్కారాలు, చికిత్స కోసం వైద్య అవగాహన శిబిరం రహీంఖానాగూడ, బీబీనగర్ మండలంలో జరిగిన కార్యక్రమంలో ఆవిడ ప్రసంగిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.దశరథ రామయ్య, మొదటి ప్రథమ శ్రేణి న్యాయ మూర్తి డి నాగేశ్వర రావు, హరనాథ్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, షేక్ హమీద్ పాషా, డైరెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ, బాలాజీ, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్, రహీమ్, భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్య నిర్వాహక సభ్యుడు, డా.యాదగిరి, బీబీనగర్ వైద్య అధికారి, వేంకట రెడ్డి, వివెర హెూటల్ చైర్మన్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



గ్రామీణ కళలను, కళాకారులను ప్రభుత్వం ఆదరించి ప్రోత్సహించాలని గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులుగౌడ్ కోరారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆ సమితి 9వ వార్షికోత్సవ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉగాది పర్వదినం రోజున పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డులోని కచ్చీరు ప్రాంగణం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు బాలనాగమ్మ చరిత్ర యక్షగాన ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కళాకారులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పోలోజు శ్రీధర్‌బాబు, ప్రతినిధులు ఎరుకల మల్లేశ్‌గౌడ్, దొడ్డి రాములు, సందగల్ల సతీశ్‌గౌడ్, బొడిగె బాలకృష్ణగౌడ్, బడుగు శ్రీరాములు, బొడిగె ప్రభాకర్, చిట్టిపోలు వెంకటేశం, గోశిక బిక్షపతి, పోలోజు రాజు, వెంకటాచారి, బడుగు బాలరాజు, గోశిక నరహరి పాల్గొన్నారు.

పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీలో దీర్ఘకాలికంగా నెలకొన్న పారిశుద్ధ్య వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గిడి మల్లయ్య ఆలేరు పట్టణంలో శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండలు తీవ్రంగా కొడుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలోని 12వార్డులలో మురికి కాలువ, చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ దోమలకు నిలయంగా మారి ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల నిరంతరం లైట్లు వెలుగుతూ విద్యుత్ బిల్లు ప్రజాధనం వృధా అవడమే కాకుండా లైట్ల మన్నిక కూడా పోతుందని అన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

శిర్గమళ్ల కిషోర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన శిర్గమళ్ల క్షేత్రయ్య భాగ్యమ్మ కుమారుడు శిర్గమళ్ల కిషోర్ డాక్టరేట్ సాధించారు. ఆయన నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో పట్టుదలతో చదువుతూ పరిశోధనలు చేసే స్థాయికి ఎదిగి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర శాఖ లో "తెలంగాణ సాయుధ పోరాటం లో దళితుల పాత్ర (1946-1951)" అనే అంశం పై విశ్రాంత ఆచార్యులు కె.రామకృష్ణ పర్యవేక్షణ లో చేసిన పరిశోధనకు గానూ ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగంలో డాక్టరేట్ ను పొందారు . కిషోర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ సైన్స్ డీన్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్జున్ రావు, చరిత్ర శాఖ ఆచార్యులు లావణ్య, ఇందిర, రమేష్, బండి శ్రీనివాస్, స్నేహితులు నాగరాజు, లక్ష్మినారాయణ, రాజు, వెంకన్న తదితరులు శుభాకాంక్షలు తెలితెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

ఆదివారం | ఏప్రిల్ 07. 2024 | www.navatelangana.com

జిల్లా కోర్టులో వైద్య శిబిరం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్, చైర్మెన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు, ఈ అథారిటీ కామినేని వైద్యుల సమన్వయంతో జిల్లా కోర్టులో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎం. నాగరాజు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, బి.తిరుపతి, 1వ అడిషనల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, జి. సంపూర్ణ ఆనంద్, జిల్లా 2వ అడిషనల్ సెషన్స్ జడ్జి, డి.దుర్గా ప్రసాద్, ఫ్యామిలీ కోర్ట్ జడ్జి కె.కవిత, డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, కె. విశ్వనాథ్ దిలీప్ రావు, ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు ఎం.ఈ. లూథర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎస్. వెంకట్ రెడ్డి, కార్యదర్శి జి. లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనికి దినసరి వేతనం రూ.300 ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శినారి ఐలయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పనికి దినసరి వేతనం రూ.300 అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి అనంతరం కార్మికులతో మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనిని , ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయడం ఖాయమని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులకు పెద్ద ఎత్తున కోత విధించిందన్నారు. గతేడాది 90 లక్షల కోట్లు కేటాయించిన మోడీ ప్రభుత్వం 63 లక్షల కోట్లకు తగ్గించిందని, ప్రజా పంపిణీ వ్యవస్థకు కేటాయించే నిధులను కూడా భారీ ఎత్తున కొత్త విధించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, మండల నాయకులు లడే రాములు, గుండెపూరి యాదమ్మ, ఓర్సు రామచంద్రం, ఆరూరి తిరుమలయ్య, రామలింగయ్య, అలివేలు, అంజయ్య, నర్మద, తిరుమలేష్, సునీత తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద కాపర్తి, ఆరెగూడెం గ్రామాల వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ లను ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఒర్సు రామచంద్రం, ఉపాధ్యక్షులుగా గుండెపూరి యాదమ్మ, అరగంట చిన్న బుచ్చమ్మ, ప్రధాన కార్యదర్శిగా బడే లావణ్య, సహాయ కార్యదర్శులుగా ఏర్పుల ప్రణీత, పొట్లపల్లి భవాని, కోశాధికారిగా తొలిచూరి మంజుల, ఆరెగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొలను అనిత, ఉపాధ్యక్షులుగా మోటే కృష్ణ భాయి, ఆరూరు నరసింహ, ప్రధాన కార్యదర్శిగా బన్వారి మమత, సహాయ కార్యదర్శులుగా ఆరూరి తిరుమలేష్, మునాల హరిత, కోశాధికారిగా ఆరూరి రామలింగయ్య లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.

సిలువేరు నరసింహ మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఔరవాణి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సిలువేరు నరసింహ (75) మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో సిలువేరు నరసింహ భౌతికకాయాన్ని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి తో కలిసి సందర్శించారు. ఎర్రజెండా కప్పిజోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నరసింహ ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు వృచ్చకాయల నర్సిరెడ్డి, ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ,గ్రామ ఎంపీటీసీ శ్రీ రామో జు జయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి ,కల్లూరి కంఠమహేశ్వరం, పార్టీ సభ్యులు కల్లూరి నరసింహ ,దాసోజు రామాచారి ,తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో శనివారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల సమాఖ్య, శ్రీనిధి రాష్ట్ర అధ్యక్షురాలు గాలెంక ఇందిర ప్రారంభి ంచారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వినోద్ కుమార్, సీసీలు ఎం సత్యనారాయణ, ఎస్ సత్తయ్య, పి నాగమ్మ, పి శ్రీశైలం, కమిటీ సభ్యులు యాదమ్మ, ఫర్హానా, భవాని, చంద్రకళ, రైతులు శ్రీనివాస్ రెడ్డి, కాశయ్య, కృష్ణయ్య, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ఆర్ట్స్ ఫెస్టివల

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుత విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న తరుణంలో స్కూల్ ఆవరణలో శనివారం ప్రి ప్రైమరీ పిల్లల కు ప్రైమ్ డే పేరుతో ఆర్ట్స్ ఫెస్టివల్ ను మై స్టైల్ - మై ఆర్ట్ అనే నినాదం తో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్, ఉప ప్రిన్సిపాల్ .కె. కె. జీస్సీ జయరాజన్ ప్రాథమిక విభాగ ఇన్‌చార్జ్ మధు నాయర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. ప్రారంభ ఉపన్యాసం లో ప్రిన్సిపాల్ కేకే జయ రాజన్ మాట్లాడుతూ పిల్లలకు ఇటువంటి కార్యక్రమాల వలన వారిలో స్టేజి భయం పోతుందని, పిల్లలు ఎక్కడైనా స్టేజి కార్యక్రమాల లో పాల్గొనడానికి ముందుకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ధరించిన కాస్టుమ్స్ కు స్థానిక మేకప్ కళాకారుడు చర్చి రోడ్డు లోని ఆర్. ఎస్. కాస్టుమ్స్ బి. శివకృష్ణ సంహకరించారు.

బెల్ట్ షాపు నిర్వాహకుని పై కేసు నమోదు

నవతెలంగాణ-నాంపల్లి

ఎన్నికల నియమావళి అమలులో బాగంగా చేసిన తనిఖీలలో మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన నాంపల్లి నరేష్ అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడనే సమాచారంతో దాడి చేసి 7.2 లీటర్ లిక్కర్ స్వాధీనం చేసుకుని ఎస్ఐ బి.లచ్చిరెడ్డి తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి రేపు బైండోవర్ చేసినట్టు తెలిపారు.

ఎంఎస్ఎన్ లేబరేటరీస్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్. ఎం ఎస్ ఎన్ లేబరేటరీస్ హైదరాబాద్ వారు శనివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో కెమిస్ట్రీ ఫార్మసిటికల్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఎండల నుండి పంటలను కాపాడుకుందాం

- ఆయిల్ ఫామ్ తోటలకు జాగ్రత్తలు అవసరం
- 400 ఎకరాలలో కాత దశలో ఉన్నాయి
- ఉద్యానవన శాఖ అధికారిని సంగీతలక్ష్మి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వేసవి కాలంలో ప్రధానంగా ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని, కొత్తగా వేసిన ఆయిల్‌ఫామ్, ఎదిగిన పంట పెరుగుదలను కాపాడుకుంటూ మంచి దిగుబడి సాధించేందుకుగాను యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని సంగీతలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె ఆయిల్ పంట సాగుకు తీసుకోవలసిన జాగ్రత్తల పై శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో 8500 ఎకరాల్లో, సాగునీటి వసతి తో రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో దాదాపు 400 ఎకరాలలో తోటలుకాత దశలో ఉన్నాయని తెలిపారు. సుమారు ఎనిమిది వేల ఎకరాలలో లేత తోటలు ఉన్నాయని పేర్కొన్నారు. మంచి యాజమాన్య పద్ధతులు పాటించిన రైతులు, పది సంవత్సరాలు పైబడిన ఆయిల్‌ఫామ్ పంట నుండి ఎకరాకు సరాసరిన 10-12 టన్నుల గెలల దిగుబడి సాధిస్తున్నారని తెలిపారు.

రైతులు విధిగా పాటించాల్సిన జాగ్రత్తలు...

ఒకటి నుండి మూడు ఏండ్ల వయస్సు గల ఆయిల్‌ఫామ్ తోటల్లో మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుమును పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలి. జనుం పూతకు వచ్చిన వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదులో చుట్టూవేయాలి. ప్రతి మొక్కకూ ఇరువైపులా ఒక్కో మైక్రోజెట్ (30 లీటర్లు లేదా 40 లీటర్లు డిశ్చార్జ్ అయ్యేవి) అమర్చుకోవాలి. వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150-165 లీటర్ల నీటిని అందించాలి. మొక్కకు ఇరుపక్కల ఒక్కో జెట్ కు గంటకు 40 లీటర్ల సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే, రోజుకు 2 గంటలు నీరు అందివ్వాలి. ఎదిగిన ఆయిల్‌ఫామ్ తోటల్లో వేసవి కాలంలో ప్రతి చెట్టుకు రోజుకు 250 నుంచి 330 లీటర్ల నీటిని అందించాలి. మూడేండ్లలోపు వయసున్న మొక్కల్లోని పూలగుత్తులను ప్రతి నెల అబ్లెషన్ సాధనంతో (రెండు సార్లు) తొలగించాలి. అవసరం మేరకు మాత్రమే (అన్ని చెట్లు కాకుండా) ఎండిన, విరిగిన లేదా చీడపీడలు ఆశించిన ఆకులను మాత్రమే తొలగించాలి. అంతర పంటలు వేసినట్లయితే నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలి. రైతులు రైతు డైరీలలో సిఫారసు చేసిన పద్ధతిలో పోషకాలను తప్పనిసరిగా అందించి ఆ వివరాలను నమోదు చేయాలి. ఎదిగిన తోటల్లో గెలలు కోసిన తరువాత నరికి ముక్కలు చేసిన ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న చొప్పను, ఖాళీ ఆయిల్‌ఫామ్ గెలలను, పాదుల్లో మల్చింగ్ గా పరచాలి. ఎదిగిన తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతి గెలను, అల్యూమినియం కడ్డీని లేదా కత్తిని ఉపయోగించి కోయాలి. ఎదిగిన ఆయిల్‌ఫామ్ తోటలకు, నెలకు ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డిఎపి, 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 2.5 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను, ఒక కేజి బొరాక్స్‌ను విడి విడిగా నీటిలో కరిగించి ఫెర్టిగేషన్ ద్వారా మొక్కలకు అందించాలి. ఇలా చేయడం వలన సమయం తోపాటు ఎరువులపై ఖర్చు కూడా ఆదా చేయవచ్చు. ఆయిల్ పామ్ తోటల్లో ఎక్కువగా పోషక లోపాలు కనిపించినట్లైతే మట్టి, పత్ర విశ్లేషణ కోసం నమూనాలు (క్రితం పంపనట్లయితే) సిఫార్సు చేసిన రీతిలో సేకరించి విశ్లేషణ కోసం పంపాలి.

నైతిక విలువలు పెంపొందేలా విద్యాబోధన సాగాలి

- స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ చందన
- అట్టహాసంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వార్షికోత్సవాలు

నవతెలంగాణ-రామన్నపేట

మారుతున్న నేటి సామాజిక మార్పులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థి దశలోనే వారిలో నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగించాలని స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన అన్నారు. స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవాన్ని స్థానిక జె.పి గార్డెన్స్ లో శుక్రవారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి చందన మాట్లాడుతూ నేటి విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల పట్ల, అమ్మాయిల పట్ల సమాజంలో చిన్నచూపు, వివక్ష కొనసాగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీ లలో ఆత్మ గౌరవం, మనోధైర్యం పెంపొందించడానికి అనుకూల పరిస్థితులు నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ సాహితీవేత్త, మధురకవి డా. కూరేళ్ళ విఠలాచార్య మాట్లాడుతూ ఒక వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి విద్య అత్యంత తోడ్పాటుగా ఉంటుందన్నారు. సమాజంలో కీలకమైన మార్పులు తీసుకురావడం ఒక విద్యా వ్యవస్థ ద్వారానే సుసాధ్యం అవుతుందని అన్నారు. చిన్ననాటి నుంచి విద్యార్థుల లో పుస్తక పఠనం అలవర్చాలని ఉపాధ్యాయులను కోరారు. ఎం.పి.పి నాగటి ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్న క్రిష్ణవేణి పాఠశాల ఉపాధ్యాయులను, ఆ విధంగా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యంను ఆయన కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థుల వివిధ నృత్య ప్రదర్శనలు అందరి విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వలుసం మాధవి, కనతాల సాయి శ్రీ లను యాజమాన్యం ఈ సందర్భంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జెవిఎస్ఎస్ మణి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహ, ఎండి అజీమోద్దీన్, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అయితరాజు శ్రీనివాస్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్ జానకి, ఉమారాణి, లక్ష్మీదేవి, పునందాస్, వినోద, మహాలక్ష్మీ, మానస, విజయలక్ష్మి కరుణ, మమత, లావణ్య,అస్మా, సుమయా, తేజ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై ఆసక్తి

- సూర్యాపేట జిల్లాలో 3,970 ఎకరాలలో సాగు చేసిన రైతులు
- మూడేండ్లపాటు ఇతర పంటలకు అనుకూలం
- నాల్గో ఏడాది నుంచి ఖాతా దిగబడి
- జిల్లాలో 10,500 ఎకరాలలో లక్ష్యంగా ఉద్యాన శాఖ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సంప్రదాయ పంటలతో కుస్తీ పడుతున్న రైతులు సేద్యంలో నూతన అధ్యయానికి శ్రీకారం చుడుతున్నారు.అధికలాభాలు పొందేందుకు ఆయిల్‌ఫామ్ సాగుకు ఆసక్తి చూపుతున్నారు.తొలిసారిగా ఆయిల్‌ఫామ్ సాగు చేసిన నేపథ్యంలో పంట సాగుకు విధానం అనుసరించాల్సిన పద్ధతులపై రైతులకు జిల్లా ఉద్యానశాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.జిల్లాలో రైతులకు ఆర్థికంగా అండగా ఉండేలా వాణిజ్య పంటను ఉద్యానశాఖ పరిచయం చేసింది.ఏడాది క్రితం నాటిన మొక్కలు ఎదుగుతున్నాయి.గతంలో భూగర్భజలాలు పెరగడంతో వరిసాగు విస్తీర్ణంపై రైతులు మొగ్గు చూపుతున్నారు.కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులు ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోవాల్సి వస్తోంది.దీంతో రైతులకు ఉపాధిబాటను చూపేందుకు జిల్లా అధికారులు 2023 లో ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రణాళిక సిద్ధం చేసింది.ఆసక్తి గల రైతులకు ఆ పంటసాగుపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పంటపై సబ్సిడీ..

జిల్లాలో 10,500 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు ఉద్యానశాఖ లక్ష్యంగా పెట్టుకుంది.ఇందులో 21-22 లో 566 ఎకరాలు, 22-23లో 1760 ఎకరాలు, 23-24లో 1644 ఎకరాలలో ఇప్పటివరకు మొత్తం 3,970 ఎకరాలలో ఆయిల్‌ఫామ్‌ను రైతులు సాగు చేశారు.కేంద్రం అందజే స్తున్న సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కొంత మొత్తం ఇవ్వాలని నిర్ణయించింది.ఆయిల్‌ఫామ్ సాగుకు కేంద్రం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయిస్తున్నాయి.అయిల్‌ఫామ్ మొక్కలు నాటిన తర్వాత నాల్గో ఏడాది నుంచి కాపు మొదలై 30 ఏండ్ల పాటు నిరంతరం ఆదాయాన్ని పొందవచ్చు. మొదటి మూడు సంవత్సరాల మొక్కల మధ్యలో ఇతర పంటలను సాగు చేసుకునే అవకాశం ఉంటుంది.ఈ పంటతో పాటు ఇతర పంటలు వేయడంతో రైతులకు ఎంతో లాభదాయకంగా మారుతుంది.



మొక్కలకు అనుకూలమైన నేలలు..

ఆయిల్ ఫామ్ సాగుకు ఇక్కడ నేలలు అనుకూలంగా ఉన్నాయి.దేశంలో వంటనూనె వినియోగం ఎక్కువగా ఉంటుంది.ఇందుకుగాను విదేశాల నుంచి పామాయిల్ గింజలను దిగుమతి చేసుకుంటున్నాం.ఈ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించేలా రాష్ట్రం చర్యలు తీసుకుంటోంది.ఈ పంట ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాలలో ఆర్థికా అభివృద్ధి సాధించాయి.రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగును పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోంది.

వంద శాతం రాయితీపై డ్రిప్‌లు అందజేత

ఆయిల్‌ఫామ్ సాగు చేసే ఎస్సీ,ఎస్టీ రైతులకు బిందు సేద్యం పరికరాలను వంద శాతం సబ్సిడీపై ఇస్తున్నారు.బీసీ రైతులకు 90 శాతం,ఇతర రైతులకు 80 శాతం రాయితీపై సాగు నీటి పారుదల పరికరాలు ఇస్తున్నారు.ఇందులో ఐదుహెక్టార్ల వరకు వికలాంగులకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు.ఇలా అయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు 125 ఎకరాల వరకు డ్రిప్ కనెక్షన్ పరికరాలు రాయితీ ఇస్తున్నారు..

ఆయిల్‌ఫామ్ యొక్క ప్రయోజనాలు..

ఎకరా వరిసాగుకు వినియోగించే నీటితో మూడెకరాల ఆయిల్‌ఫామ్ సాగు చేయొచ్చు. మూడేండ్ల పాటు అరటి,మిరప, సోయాబీన్,పసుపు, కూరగాయలు,పూలు, నువ్వులు, వేరుశనగ, పొద్దు తిరుగుడును అంతరపంటలుగా సాగు చేయొచ్చు. ఒక టన్ను గింజల ధర రూ.19వేలు ఉంటుంది. ఎకరాకు 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తుంది.ఈ పంటపై ప్రకృతివైపరీత్యాల బెడద ఉండదు రైతులకు ప్రతిఏడాది నికర ఆదాయం 30 ఏండ్ల పాటు పంట దిగుబడి ఉంటుంది. వరిపంటతో పోల్చితే ఈ పంట వేయడం వల్ల శ్రమ తక్కువగా ఉంటుంది లాభాలు అధికంగా ఉంటాయి.

రైతులకు ఈ పంటతో లాభదాయకమే

జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి.నాగయ్య

ఆయిల్‌ఫామ్ సాగు చేయడం వలన రైతులకు లాభదాయకంగా ఉంటుంది. ప్రభుత్వం మొక్కలు, డ్రిప్‌పై సబ్సిడీలు ఇస్తొంది.నాలుగేండ్ల పాటు ఎకరాకు రూ.4,200 చొప్పున రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుంది.ఈ పంటకు కోతులు,పందులు,పక్షుల బెడద ఉండదు.అలాగే ప్రకృతి విపత్తులతో నష్టం కలగదు.మొక్కలు నాటిన ఐదో సంవత్సరం నుంచి గెలలు వేస్తాయి.అప్పటి నుంచి ఎకరానికి ఏటా రూ.లక్ష వరకు ఆదాయం వస్తుంది.రైతులకు తక్కువ పెట్టుబడితో మంచిఆదాయం ఉంటుంది.

కుట్రలు, కుతంత్రాలతో కాలయాపన

- కాళేశ్వరంపై చిల్లర ప్రేలాపనలు
- అధికార పార్టీ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పాలన కంటే కుడా కుట్రలు,కుతంత్రాలకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు.బీఆర్ఎస్ పిలుపు మేరకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ సెంటర్ వద్ద జరిగిన రైతుదీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాళేశ్వరంపై చిల్లర ప్రేలాపనలు చేయడమే ఇందుకు అద్దం పడుతుందన్నారు.పంట నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా ఏ ఒక్కరూ ఎందుకు పెదవి విప్పడం లేదని నిలదీశారు. జరుగుతున్న ఘోరకలిని చూసి ఆత్మస్థైర్యం దెబ్బతిన్న రైతాంగాన్ని పరామర్శించేందుకే మండు టెండలను ఖాతరు చేయకుండా తమ అధినేత కేసీఆర్ పొలంబాట పెట్టారన్నారు.ఇవేమీ పట్టని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా అధికార పార్టీ యంత్రాంగం మొత్తం క్రికెట్ మోజులో నిమగ్నమయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ ద్రోహం తోటే తెలంగాణలో పంటలు నాశనమయ్యాయన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లానుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు గజ దొంగల్లా దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టర్లను,రైస్‌మిల్లర్లను బెదిరించి మరీ వసూళ్లకు పాల్పదడమే ఇందుకు నిదర్శనమన్నారు.రేవంత్‌రెడ్డికి ఢిల్లీ బాస్‌ల చుట్టూ తిరగడమే సరి పోతుందన్నారు.ఇక్కడ వసూలు చేసిన దోపిడీ సొత్తును ఢిల్లీ పెద్దలకు కప్పం కట్టేందుకే రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారన్నారు.ఎన్నికల హామిలో భాగంగా ఇచ్చిన రుణమాఫీ,రూ. 500 బోనస్‌లు ఏమయ్యాయని సూటిగా ప్రశ్నించారు.ఎన్నికల సంఘం అనుమతి కోరుతూ సీఎం ఎన్నికల సంఘానికి లేఖ రాసేటట్టయితే అందుకు మద్దతుగా బీఆర్ఎస్ లేఖ రాస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట నారాయణగౌడ్,ఉద్యమనాయకులు నిమ్మలశ్రీనివాస్‌గౌడ్,మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్,ఎంపీపీ నెమ్మాదిభిక్షం, జెడ్పీటీసీ జీడిభిక్షం, పట్టణ అధ్యక్ష,కార్యదర్శి సత్యనారాయణ,బూర బాలసైదులు, నాయకులు ఉప్పలఆనంద్,జీవన్‌రెడ్డి, కొణతంసత్యనారాయణ,కౌన్సిలర్లు భాషా, తాహేర్, వల్దాస్ సౌమ్యజాని, బత్తుల జానీ,సల్మా మస్తాన్, ప్రభాకర్‌రెడ్డి, పల్స వెంకన్న,దేశగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



'మైహోమ్'లో సోషల్ రెస్పాన్సిబిలిటీ

నవతెలంగాణ-మేళ్లచెర్వు

సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు నందు మైహోమ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్‌రావు పేరు మీద ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మేళ్లచెరువు,కందిబండ, చింతలపాలెం, రేవూరు ,మఠంపల్లి ,చౌటపల్లి ,రఘునాథపాలెం, తొగ్రాయి, గణపవరం గుడిబండ,మేళ్లచెరువు, మఠంపల్లి మొత్తం 12 ప్రభుత్వ పాఠశాలల నందు 10 వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన 36 మంది విద్యార్థులకు రూ.2.16 లక్షల స్కాలర్‌షిప్ అవార్డును శనివారం పంపిణీ చేశారు.ప్రథమ అవార్డు రూ.8వేలు, ద్వితీయ అవార్డు రూ.6వేలు, తృతీయ అవార్డు కింద రూ.4వేలతో పాటు సర్టిఫికెట్స్‌ను ఆ సంస్థ యూనిట్ హెడ్, ప్రెసిడెంట వర్క్స్ శ్రీనివాస్‌రావు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైహోం గ్రూప్ చైర్మెన్ 60 వ సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినివిద్యార్థులను ప్రోత్సహించేందుకు డాక్టర్ జూపల్లి రామేశ్వర్‌రావు మెరిటోరియస్ మహా స్కాలర్‌షిప్ అవార్డులు ఇస్తున్నామన్నారు.పేదరికంలో పుట్టిన ఎందరో గొప్పగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరారన్నారు.వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.విద్యార్థులకు జీవితంలో ఇంటర్ విద్యగొప్ప టర్నింగ్‌పాయింట్ అని, చాలా జాగ్రత్తగా ఆలోచించి అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,తల్లిదండ్రులు, సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, అడ్వయిజర్ జగన్నాథరావు,ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



కూలీలకు 200 రోజులు ఉపాధిపనులు కల్పించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



జిల్లాలో తీవ్ర కరువుపరిస్థితులు ఉన్నందున పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు అన్ని గ్రామాలలో ఉపాధిపనులు కల్పించి, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు, ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం తీసుకుపోతుందన్నారు.ఈ ప్రాంత ప్రజలకు ఎందుకు తాగు, సాగునీరివ్వడం లేదని ప్రశ్నించారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా నీరు రాకపోవడంతో తాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, పోషణబోయిన హుస్సేన్, అధ్యక్షులు షేక్ ఖాశీం, రైతు సంఘం మండల నాయకులు షేక్‌సైదా పాల్గొన్నారు.

'విద్యార్థులకిష్టమైన రంగాల్లో ప్రోత్సహించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులను వారికి ఇష్టమైన రంగాలలో ప్రోత్సహించాలని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావెల్ల సీతారామయ్య అన్నారు. శనివారం పట్టణపరిధిలోని కుమ్మరగొండ గ్రామ శివారులో ఉన్న తేజ విద్యాలయంలో పాఠశాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో క్రీడలు, పాఠ్యేతర అంశాలకు సంబంధించిన వివిధ పోటీలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ రాంబాబు, డైరెక్టర్ సోమిరెడ్డి,వైస్‌ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంజీయూ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లింపు నోటిఫికేషన్ విడుదల

నార్కట్ పల్లి: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ 2 4, 6 సెమిస్టర్ల రెగ్యులర్ ,1,3,5 సెమిస్టర్ల బ్యాక్లాగ్ విద్యార్థులు తమ పరీక్షల ఫీజు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 22 లోగా , రూ.100 అపరాధ రుసుంతో ఈ నెల 24 లోగా నమోదు చేసుకోవాలని పరీక్షల నియంత్రణ అధికారి డా ఉపేందర్ రెడ్డి శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. అదేవిధంగా ఎంజీయూ పరిధిలో సి బి సి ఎస్ విధానంలో 2016- 2017, 2017- 18, 2018 -19 విద్యా సంవత్సరం బ్యాక్లాగ్ విద్యార్థుల కొరకు చిట్టచివరి అవకాశంగా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ ద్వారా 2016 నుండి 19 వరకు విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ అభ్యసించి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 22 లోగా , 100 రూపాయల అపరాధ రుసుంతో ఈ నెల 24 లోగా చెల్లించాలని తెలిపారు. సంబంధిత కళాశాలలు సైతం 23 ఏప్రిల్ లోగా అప్లికేషన్లను విశ్వవిద్యాలయానికి సమర్పించాలని పేర్కొన్నారు.

రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొనడం అభినందనీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేస్తామని పేర్కొనడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఎస్సీ,ఎస్టీ,బీసీ ఇతర రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతానికి మించి ఉండరాదని రాజ్యాంగంలో ఉందని, రాజ్యాంగాన్ని సవరించి అయినా సరే 50 శాతం పరిమితి ఎత్తివేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొనడం అభినందనీయమని అన్నారు.ప్రస్తుతం దేశ జనాభాలో 60 శాతానికి పైగా బీసీలు ఉన్నారని కానీ కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు బీసీలకు అమలవుతున్నాయని అన్నారు.రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేయడం వల్ల బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా బీసీల కులగణన ద్వారా కూడా బీసీల యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని అన్నారు.

అన్ని చెక్‌పోస్టుల్లోనూ గట్టినిఘా



- స్ట్రాంగ్‌రూమ్‌లో సీజింగ్ నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులు
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సీజింగ్‌ను పకడ్బందీగా చేపడుతున్నామని, అన్ని చెక్‌పోస్టుల్లో గట్టి నిఘా పెట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్రమ నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువులు పట్టుకొని బాధితులు ఆధారాలు గ్రీవెన్స్ కమిటీ కి అందచేస్తే పరిశీలన తదుపరి 24 గంటలలోపు అందచేస్తున్నామని తెలిపారు.జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని ,జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని, ప్రజలు సహకరించాలన్నారు.జిల్లాలో శనివారం వరకు నగదు రూ.143.85 లక్షలు, మద్యం 11389.75 లీటర్ల విలువ రూ.46.36 లక్షలు, 2 వాహనాల విలువ రూ.3.39 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ.113.63 లక్షలు ఇతర వస్తువుల విలువ రూ.72.07 లక్షలు మొత్తం 379.30 లక్షలు ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు పంపిణీ

- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వెటర్నరీ అధికారి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని మేఘ్యతండ, నాగులపహాడ్ గ్రామాల్లోని పశువులకు మండల ఇన్‌చార్జి పశువైద్యాధికారి డా.యర్రంశెట్టి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా. కుమారస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి టీకాల ఆవశ్యకతను వివరించారు.టీకాల పంపిణీ నమోదు రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు.టీకాలు వేసేటప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి, వ్యాక్సిన్ క్యారియర్లోని ఐస్ ప్యాక్స్‌ను, వ్యాక్సిన్‌ను పరిశీలించారు. టీకాల పంపిణీ కార్యక్రమం ఇంకా వారం రోజులే వున్నందున సిబ్బంది మరింత వేగంగా పనిచేయాలని ఆదేశించారు.236 పశువులకు ఉచితంగా టీకాలేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. వెంకన్న, జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ స్వరూప్, గోపాలమిత్రలు సైదులు, మహబూబ్‌ఆలీ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన కాంగ్రెస్

- పర్యాటక రంగ అభివృద్ధికి కృషి
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తక్కువ సమయంలోనే అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌దేనని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్‌రమేశ్‌రెడ్డి అన్నారు.35వ వార్డు కౌన్సిలర్ జ్యోతికర్నాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా శనివారం స్థానిక తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో అతి తక్కువ సమయంలోనే ఐదు గ్యారంటీలను అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సొంతమన్నారు.ఇందిరమ్మ ఇళ్లు ప్రతి నియోజకవర్గానికి 3500 కేటాయిస్తామన్నారు.35 వ వార్డు చర్చి కాంపౌండ్‌లో 50 నుంచి 100 వరకు ఇళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు.చర్చి కాంపౌండ్‌ను దత్తత తీసుకుని అవసరమైతే సొంత నిధులతో అయినా చర్చి కాంపౌండ్‌ను అభివృద్ధి చేస్తానని చెప్పారు.అదేవిధంగా చర్చి కాంపౌండ్‌లో ఉన్న చర్చితో పాటు మజీద్, దేవాలయాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు.దేశ భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని కాంగ్రెస్‌వైపే ప్రజలంతా ఉన్నారని కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.భావి ప్రధాని రాహుల్‌గాంధీ నేతృత్వంలో తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టో పేదవారి కలలను అభివృద్ధిని కాంగ్రెస్ పూర్తి చేస్తుందన్నారు.గడిచిన మూడునెలల్లో పార్టీ చేసిన పాలన కేవలం ట్రైలర్ మాత్రమేనన్నారు. మున్ముందు దేశభవిష్యత్‌ను మార్చేలా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు.సీఎం రేవంత రెడ్డి ప్రజల కష్టాలు కన్నీళ్లు చూసిన వాడని ,ఏ ఒక్కరికి ఏ చిన్న కష్టం రాకుండా చూసుకుంటాడన్నారు.

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

నవతెలంగాణ-చండూర్



నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి అధ్యక్షతనసమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ ను ప్రజలు ఆదరించిఅత్యధిక మెజార్టీతో, ప్రశ్నించే గొంతును, పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు.విద్యార్థి దశ నుండి 35 సంవత్సరాలుగా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజల పక్షాననిస్వార్థంగా నిలిచి,అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టి, ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పోరాడే వారని అన్నారు. సాగునీరు అందించే పాలమూరు- రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి, ఉదయసముద్రం, బస్వపురం, గంధమల్ల దేవాదుల, ప్రాజెక్టులు పూర్తి చేయాలని, విద్య, వైద్యం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఆయనకు, సీపీఐ (ఎం)కు ఉందన్నారు. ఈ నియోజకవర్గం లో, భిన్న పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ, వారు స్వార్థ ప్రయోజనాల తప్ప, ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదని, డబ్బులతో ప్రజలను తప్పుతోవ పట్టించి ఎన్నికల్లో గెలవాలనే, ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, ఈరటి వెంకన్న, బుర్కల అంజయ్య గౌడ్, స్వామి, నారపాక శంకర్, కొత్తపల్లి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సుపరిపాలన ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించు కోవాలి అని ఎంజియూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం, సమాచార హక్కు పరిరక్షణ సమితి , జాతీయ ఎలక్షన్ వాచ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఓటరు అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, ఎలక్షన్ వాచ్ జాతీయ చైర్మెన్ డా బొమ్మరబోయిన కేశవులు హాజరై మాట్లాడారు. ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరక్షరాస్యులు, పేదలు ఓటింగ్లో పాల్గొంటూ తమ ఓటు హక్కును ఎక్కువ శాతం వినియోగించుకుంటుండగా పట్టణ ప్రాంతాల్లో చదువుకున్న వారు, మేధావులు ఎక్కువ శాతం నిరాసక్తత తో ఓటుకు దూరంగా ఉంటున్నారని వివరించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో హైదరాబాద్లో 32శాతం మాత్రమే పోల్ అవడం ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. సమాజం నుంచి ప్రతి మనిషి ప్రతి ఫలం పొందుతున్నందున, ముఖ్యంగా చదువుకున్న వారు ఎన్నికలు ఓటింగ్ విషయంలో తమ వైఖరి మార్చుకోవాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డా.కేశవులును వీసీ ప్రొ.గోపాలరెడ్డి శాలువా, మేమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంజీ యూ ఓఎస్డీ ప్రొ. డా.అంజిరెడ్డి, ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.మద్దిలేటి, ఎలక్షన్ వాచ్ కమిటీ సలహాదారులు భాస్కర్ రెడ్డి, ఉప్పలయ్య, ఏంజీయు పీఆర్ఓ మధు, శేఖర్, సైదులు, స్వప్న , ఏస్డీ అజ్మద్, బి ఎస్ హెచ్ పీఎస్, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, ఎం జీ యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యసిబ్బందికి జ్ఞాపికలు అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని శనివారం నార్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్ఞాపికల అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రామకృష్ణ క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి

నవతెలంగాణ- నకిరేకల్



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని కొనుగోలను వేగవంతం చేయాలని పౌర సరఫరాల డిప్యూటీ కమిషనర్ పద్మజ, జిల్లా పౌర సరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు సూచించారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని చీమల గడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఉన్నందున కేంద్రాల్లో మంచినీరు, నీడ కోసం టెంట్, టాయిలెట్స్, కరెంటు వసతులు ఉండే విధంగా చూడాలన్నారు. ఇప్పటివరకు 15 వేల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సెంటర్ ఇన్‌చార్జి నాగరాజు అధికారులకు వివరించారు. ఆయన వెంట నకిరేకల్ తహసిల్దార్ జమీరుద్దీన్, డీటీసీఎస్ జ్యోతి ఉన్నారు.

భవిష్యత్‌లో ఫార్మారంగానికే ప్రాధాన్యత

- మెడ్‌ప్లస్ హెచ్‌ఆర్ ఎండీ తాజుద్దీన్

నవతెలంగాణ-చివ్వెంల



భవిష్యత్‌లో ఫార్మారంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని మెడ్‌ప్లస్ హెచ్‌ఆర్ ఎండి తాజుద్దీన్ అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లిలోని ప్రతిష్ఠ ఫార్మా కళాశాలలో డి ఫార్మసీ, బీ.ఫార్మసీ, ఫామ్‌డి చివరి సంవత్సర విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల చైర్మెన్ శివరామకృష్ణయ్యతో కలిసి మాట్లాడారు.గతేడాది కళాశాలకు NAAC A గ్రేడ్ రావడం కళాశాలకు ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు.చదువుకునే దశలోనే విద్యార్థులు భవిష్యత్‌తరానికి ఉపయోగపడే విద్యనే ఎంచుకొని చదవడం ద్వారా భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలను సంపాదించుకోవచ్చన్నారు.కళాశాలలో ఏర్పాటుచేసిన క్యాంపస్ ప్లేస్మెంట్‌కు 25 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులు కళాశాల దశలోనే భవిష్యత్‌తరానికి ఉపయోగపడే సైన్స్ పరిజ్ఞానం ఉన్న వాటిపై మెళకువలను నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్,సెక్రెటరీ డాక్టర్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధు, వైఎస్ కుమార్, రమేష్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేసవి ఉష్ణోగ్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిహెచ్సి డాక్టర్ నవీన్‌కుమార్ శనివారం నవతెలంగాణకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఉదయాన్నే 10:30 గంటలలోపు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించుకొని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధులు పిల్లలు 10,11 గంటలలోపే ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, తిరిగి సాయంత్రమే ఎండల తీవ్రత తగ్గాక ఎక్కడినుండి ఎక్కడికైనా వెళ్లాలని, మంచినీటిని విరివిగా తీసుకోవాలని,. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని చెప్పారు. తప్పనిసరి మధ్యాహ్నవేళలో ప్రయాణించే వాహనదారులు తగుజాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని, రోజు,రోజుకు పెరుగుతున్న ఎండల కారణంగా, ఉపశమన చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ఐడెడ్, ప్రైవేట్ పాఠశాలలలో ఒంటిపూట బడులు నిర్వహించడం తెలిసిందేనని అన్నారు. మండల ప్రజలు ఎండల తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు చెరుకురసం, శీతల పానీయాలు , కొబ్బరి బోండాలు, ఫ్రూట్ జ్యూస్ సేవిస్తూ ఎండల తీవ్రతనుండి రక్షణ పొందాలన్నారు. పనికి ఆహారం పథకం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు ఎండల తీవ్రతను పట్టుకునేందుకు ప్రతి ఒక్కరు రోజువారిగా కనీసం ఐదు లీటర్ల మంచినీరు తాగాలని, ఓఆర్ఎస్ సేవించాలని , వదులైన కాటన్ దుస్తులు ధరించాలని తెలియజేశారు.

జన జాతరకు తరలిన కాంగ్రెస్ నాయకులు


నవతెలంగాణ- నల్లగొండ టౌన్



తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి వాహనాలు ర్యాలీగా తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు,సూరెడ్డి సరస్వతి, దుబ్బ రూపా, లలిత,పలువురు కౌన్సిలర్లు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కత్తుల కోటి, గాలి నాగరాజు, జూలకంటి సైదిరెడ్డి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద అడిశర్లపల్లి : హైదరాబాద్ లోని తుక్కుగూడలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు ఉమ్మడి పీ ఎ పల్లి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్షుడు వీరబోయిన యల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు,ప్రజలు బస్సుల్లో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

నాగార్జునసాగర్ : కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల జన జాతర సభకు నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం తరలివెళ్లారు. వెళ్లారు.అనంతరం జనజాతర సభకు వెళ్లే బస్సును కాంగ్రెస్ సీనియర్ నాయకులు,10వ వార్డు కౌన్సిలర్ మోహన్ రావు,నందికొండ చైర్పర్సన్ అన్నపూర్ణ,9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ప్రారంభించారు.సభకు తరలిన వారిలో దేరంగుల కృష్ణ,వెంకటేశ్వర్లు, గుడిసె రాజు, తల్వార్,శేఖర్,ప్రేమ్ కుమార్, రాజశేఖర్, నరసింహ, వెంకీ, నాని, వినయ్ తదితరులు ఉన్నారు.



నాంపల్లి: హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడ లో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు , అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. వారితో పాటుగా వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు (సంజీవరెడ్డి), నాంపల్లి పట్టణ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య గౌడ్, శీలం జగన్మోహన్ రెడ్డి, మలిగిరెడ్డి చంద్రారెడ్డి, ఏరెడ్ల. నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు నిమ్మల వెంకట్ రెడ్డి, గాదేపాక యాదయ్య తరలి వెళ్లారు.

తిరుమలగిరి సాగర్ : కుందూరు జానారెడ్డి ఆధ్వర్యంలో కుందూరు జైవీర్, రఘువీర్ రెడ్డి సమక్షంలో మండలం నుంచి భారీగా హైదరాబాదులో తక్కుగూడ జనజాతర సభకు మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు మేరావత్ మునినాయక్, మండల కాంగ్రెస్ నాయకులు నాగేందర్, బిచ్చాలు,చింతల పాలెం గ్రామ అధ్యక్షులు కాశీరామ్, శ్రీను, నాయకునితండా గ్రామ అధ్యక్షులు బాలు నాయక్, నాగరాజు, కొండల్, మోతి, దస్రు, స్వామి, మోత్య, గురవయ్య దేవుజా, నాగేశ్వర్ రావు, సోమ్లా, బాలసైదా, శంకర్, రమేష్, వెంకటేశ్వర్లు,రత్తు,లి తదితరులు పాల్గొన్నారు.

